శ్రీరస్తు

# శృంగారము



శ్రీ॥ శే॥ వేదుల సూర్యనారాయణశాస్త్రి
సంస్కృత పండితుఁడు

మొదటి ముద్రణ - 1925
రెండవ ముద్రణ - 1957
మూడవ ముద్రణ - 1987

ప్రతులు : 500

వెల : రూ॥ 10

దొరుకుచోటు :

చర్ల మృదులకుమారి
33, కిర్లంపూడి లేఅవుటు
విశాఖపట్టణం - 530 023
ఫోను - 575093, 575841

ముద్రణ :

లలితా ఆర్టుప్రెస్
టౌన్‌హాల్ రోడ్డు
విశాఖపట్టణం - 1

# పీఠిక

ఆర్యులారా! ఓ పరమార్థతత్పరులారా!! ఆస్తికులారా!!! మహానుభావుండగు భర్తృహరి యంతటి మహాకవీశ్వరుండు కూడ సదుపదేశంబును గ్రహింపని యీ మూఢ ప్రపంచమునకు సద్విషయంబుల బోధించుటయం దెంత శ్రమపడినను "చమురుఖర్చే కాని బిడ్డ బ్రతుక"దను సామెతగ నిరుపయోగంబని నిశ్చయించుకొని

"శ్లో. బోద్ధారోమత్సరగ్రస్తాః
ప్రభవస్స్మయ దూషితాః
అబోధోపహతాశ్చాన్యే
జీర్ణమంగే సుభాషితం.

భావము

పరులచే నుపదేశింపఁబడిన సద్విషయంబులు దెలిసికొనఁజాలినవారు "ఒకఁడుపదేశించువాఁడా! మేము వినవలసిన వారమా! అను నసూయచేఁ గూడినవారగుటచేతను, ప్రభువులు గర్వముచే నొరులెఱుంగని వారగుటచేతను, ఇతర మానవులు తెలిసికొనలేనంత యుపమూర్ఖతతో నున్న వారగుటచేతను, ఐరోప దేశంబులను ఇక్కఁగ వినకుండిరి. కావున నా నుంచి మాటలు పెడదింపను. నాయందె యిముడ్చుకొందును" అని యర్థము గల యొక శ్లోకంబును జెప్పి ప్రపంచంబున కుపదేశించుటలో విరక్తి జెందినట్లు కనుపట్టుచున్నది.

ఇది యిట్లుండ నావంటి యల్పజ్ఞుండిట్టి పనికి సిద్ధపడుట కేవలము హాస్యాస్పదమని నే నెఱుంగకపోలేదు. అయిన నొక్కొక్క మనుష్యున కొక్కొక్క పనియందు వేగమధికంబుగ నుండును. ఆ వేగమా మానవుని దత్కార్యంబున బలవంతం బుగఁ బ్రవేశపెట్టి కొన్ని కష్టంబులనో; సుఖంబులనో యనుభ వింపఁజేసికాని శాంతింపదు.

కావున నేను బంగారమను పేరుతోఁ గొన్ని పద్యంబుల వ్రాసి ప్రపంచము కేవలము గుర్తిడికానిచో, నివి నీతి బోధ కంబులు కాకపోవనియు నా ప్రయాసము కొంచమేనియు సఫలము కాకపోదనియు దృఢముగ విశ్వసించి యీ పద్యం బుల కుపోద్ఘాతము వ్రాయుటాని "వస్తువందమును బిచ్చుకలు ముప్పందుము" ననునట్లు గ్రంథంబుకంటె నవసరంబు ననుస రించి దీనిని విస్తరింపఁ బోవుచున్నందులకుఁ బండితులు మన్నింతురుగాక!

"కోటివిద్యలు కూటికొఱకె" అను నార్యోక్తి పూర్వమట్లె యుపయోగపడినదేమో కాని రానురానట్లు కాక "అనేక కోటి విద్యలు బహుకోటి దురభ్యాసములకే" యను విధముగ మారినది. అట్లు కాదేని

శ్లో. అనారోగ్య మనాయుష్య
మస్వర్గ్యంచాతి భోజనం
అపుణ్యం లోకవిద్విష్టం
తస్మాత్తత్పరి వర్జయేత్.

తాత్పర్యము.

అతిభోజనము వలన ఆరోగ్యమును, ఆయుష్యమును, పుణ్యమును బోవును. స్వర్గము రాదు. లోకముతో విరోధము వచ్చును. కావున నెవ్వఁడు నతిభోజనము చేయకూడదు. ఆకలి తీరునంతవఱకె భుజింపవలెను.

శ్లో. జీవనాదధికం గృహ్ణన్నరోయాత్యధమాంగతిం.

భావము.

జీవనముమాత్రము జరుగుటకంటె నెక్కువ సంపాదించువాడు నరకలోకంబును బొందును.

శ్లో. ఆప్రావిణోగృహస్థైప్రవసాభికారాచ్ఛుభోజనాత్
అచ్ఛిద్రొవసనాద్ధానాద్యాహ్యయుచ్ఛన్నశత్యధః.

తాత్పర్యము.

ప్రతి మనుష్యుఁడును వర్షము నాపుటకుఁ జాలినంత కొంపను, ఆకలి శాంతింపఁ జేయుటకు మాత్రమే తగిన యన్నమును, చినుగకుండుట మాత్రమే లక్షణముగాఁ గల గుడ్డను, మోక్షసాధనమగు జ్ఞానమును గోరవలయును గాని యంత కెక్కువ గోరినచోఁ బాపలోకంబునఁ బడును.

అని పరాశరమన్వాది ధర్మశాస్త్రంబులు ఘంటాపథంబుగ ఘోషించుచుండ జనులు వీనిని దృఢపాత్రియంబుగఁ దిరస్క

రించి కేవలము కూటికొఱకును గుడ్డకొఱకును గాక యున్నత్త తమేఁ గేవల భోగపరాయణులై పరమార్థదృష్టి నించుకంత యెఱుంగక యిహలోకంబె శాశ్వతంబని తలంచుచు మూర్ఖలోక ప్రోత్సాంబులకు లొంగి తామె లోకంబున సర్వసంపత్సంపన్నుల మను బిరుదంబు నార్జింపఁ గోరి క్రిందుమీదెఱుంగక కీర్త్యప కీర్తులం బాటింపక ధర్మాధర్మవిభేదంబులం గనక పైకిఁ గేవల దురభ్యాసంబులవలెఁ జూపట్టక సదభ్యాసంబులవలెఁ జూపట్టు మహాగృహంబులకొఱకును, ధనకనకవస్తువాహనాదులకొఱకును, అమూల్య వస్త్రంబుల కొఱకును, వివాహాదులయందు మహోత్స వంబుల కొఱకును, అతిభోజన ప్రతిభోజనంబుల కొఱకును, కేవల దురభ్యాసంబులగు జూదమాడుట, కల్లుద్రాగుట, చుట్టలం గాల్చుట, పొడుముఁ బీల్చుట మొదలగు కార్యంబులకొఱకును దుర్వ్యక్తులం బ్రవేశించుచుఁ, పర ద్రోహైక పరాయణులై, విత్తార్జనంబె ప్రధానంబని తలంచుచు, ననేకులు చెలరేగి భయ భక్తులు వదలి యేల తిరుగవలయును?

ఏవి లేకపోయిన జీవయాత్ర జరుగకపోదో? యేవి పరాపరహింసలం గలిగించునో? యేవి యిహపర లోకంబులకు హానికరంబులో? యవి దురభ్యాసంబులనియు, ఏవి లేకపోయిన జీవయాత్ర జరుగదో? ఏవి పరాపరహింసలం గలిగింపవో? ఏవి యిహపర లోకంబులకు హానికరంబులు కావో? యవి సదభ్యాసంబు లనియుఁ జెప్పఁబడును.

ఇది యిట్లుండ

శ్లో. ఆశాయా యే దాసాస్తే దాసాస్సర్వలోకస్య
ఆశాదాసీయేషాంతేషాందాసాయతేలోకః

తాత్పర్యము.

ఎవ్వఁ డింద్రియ నిగ్రహము లేక భోగ భాగ్యంబులను గోరునో? వాఁడు ప్రపంచంబునకంతకును దాస్యంబుఁ జేయ వలయును. అనగా నెల్లవారికిని లొంగి యుండవలయును. ఎవ్వఁడు భోగ భాగ్యంబులను గోరడో? వానికి సర్వజనులు లొంగి దాస్యము చేయుచుందురు.

శ్లో. వేదాద్విద్యాభ్యాసంచ లోకంతాముకనకేషుచ
తామతేష్వప్యనాసక్తో సాక్షాద్భర్గోనరాకృతిః.

తాత్పర్యము.

ప్రతి మనుష్యునకును బ్రహ్మదేవుడు స్త్రీలు, బంగారమ్ము అను రెండు వస్తువులయందు విశేషముగఁ గోరికను గలిగించి నాఁడు. ఈ రెండు వస్తువులయందును గోరికలేని పురుషుఁడు శంకరునితో సమానుఁడు. అనగా నీశ్వరుని యంతటి మహాను భావుఁడు.

పైని వ్రాసిన శ్లోకంబులను బట్టి యాశకు లొంగనివారికి సర్వజనులు లొంగుదురనియు, కాంతాకనకంబుల యందుఁ గోరికలేనివాఁడు శంకరునితో సమానుఁడనియుఁ దెలుచున్నది. గొప్పతనంబు లన్నిఁటికంటెను సర్వజనులను దనకు లోఁబఱచు కొని యీశ్వర సమానుఁడని యనిపించుటకంటె గొప్పతనంబు

6



లేదు గదా? కాన( గాచ సమానంబులగు నితరాధిక్యంబులం దృణించి యీ మహాధిక్యంబును సంపాదింపఁ బురుషుఁడు ప్రయత్నింపరాదా? అయినను నిందు: పూర్వార్థంబగు కాంతపై నాన వదలవలయు ననుటలోఁ జాలఁ గష్టంబును ప్రయోజన భంగంబును గలుగుచున్నవి. ఏలయందురా? స్త్రీని కేవల కామోప భోగార్థంబుగ స్వీకరించుట మహా దోషమని యొప్పుకొనక తప్పదు. కాన నందుకొఱకుఁ గాకపోయినను "తిష్ఠ కుదిరినగాని నిష్ఠ కుదుర" దను సామెతగ జీవనాధారంబగు నాహారాదికంబు లేకున్న మోక్షప్రాప్తికై తపశ్చర్యాదికంబును, సత్కార్యచరణంబును నెరవేర్పుటకు వీలుపడదు. కావున నట్టి యాహారాదులను యాచనము చేసి సమకూర్చుచు నితరోపచారంబుల నాచరించుటకును నవిలక్ష్యంబు లగు నాగంతుక రోగ జరాది దోషంబులు శరీరంబు నాశ్రయించి పీడించినప్పుడు నరుం డశక్తుండయి యితర సాహాయ్యంబు నపేక్షింపవలసి వచ్చినప్పుడు తగు సాహాయ్యంబు నాచరించుటకును, నిదిగాక "అపుత్రస్య గతిర్నాస్తి" అను వచనప్రకారము పుత్రులు లేనివారికి సద్గతులు గలుగవు గాన నట్టి పుత్రులను బడయుటకొఱకును, తనుకనే రఘువంశపు రాజులను వర్ణించు నప్పుడు "ప్రజాయై గృహమేధినాం" సంతానము కొఱకే భార్యాస్వీకారము జేయువారనియుఁ గామముకొఱకుఁ గాదని యును గాళిదాసుఁడు వర్ణించి యున్నాఁడు. ఈ సద్గతి

సదుపచారంబులకొఱకు సత్పుత్రీ స్వీకారము తప్పదని యని
కొందరు. మఱియొక విధమున సద్గతి సదుపచారంబులనొందఁ
గలుగువారది గూడఁ దప్పించుకొన వచ్చును. అయినను
గొందఱిట్టి నష్టముల శంకింతురేమో యని యిది మాత్రము
తప్పదని వ్రాసితిని. ఏ కార్యమున నుపయోగపడక పోవుటయే
గాక పైఁబెచ్చు సకలానర్థ కారణంబును, సర్వపాప హేతువును,
సకలప్రయాస సాధ్యంబువగు బంగారంబు నేల కోరవలయునో?
అది కేవలము నింద్యమని యెఱింగినవారు జగంబున లేరు
గాఁబోలు. అట్లన నేల? బంగారంబు సౌందర్య కారణంబు
కాదా యని కొందఱు మందమతు లనవచ్చును. నిజముగ నది
సౌందర్యంబు నీయఁజాలదు. అయినను "పదుగురాడు మాట
పాడియై ధరఁజెల్లు" నన్నట్లు మందమతులైనను బదుగు
రంగీకరించిన దానిని కాదని యొప్పించుట మహాప్రయాస
[illegible] కాన "తుష్యతుదుర్జన న్యాయంబున" నట్టి స్వల్ప
ప్రయోజనంబు నంగీకరించినను నిట్టి స్వల్పోపయోగంబును
గోరి మహానర్థకంబు బంగారంబును గోరుట తప్పని బుద్ధి
మంతులు చెప్పకయే గ్రహింపక మానరు. ఇట్టి తుచ్ఛ బంగా
రంబునం దాశ వదలి యీశ్వర సమానత్వంబు నార్జింపరాదా?
సకల కష్టంబులంబడి బంగారంబు నార్జించి సామాన్య మానవు
లతో సామ్యంబు సంపాదించుటకంటె నే కష్టములు లేకుండ
సంభవించు నీశ్వర సామ్యంబు నార్జించుట బుద్ధిమంతులకు
లక్షణంబు గదా? ఇట్లాచరింపకపోవుట దురభ్యాసము కాదా?

అయినను "గతానుగతికో లోకోనలోకః పారమార్థికః" లోకము వెళ్ళినదాని ననుసరించును. అటుగా "నొకఁడెట్లుచేసిన నట్లు చేయునదే కాని పరమార్థంబు నాలోచింపదు" అందువల్ల పండితులు, పామరులు, మహారాజులు, నిరుపేదలు, సాధు పీరననేల? సకల మానవులు నేమి చింతయో? యేమి పాపమో కాని యీ హేమవ్యామోహంబునఁ జిక్కి సకల బాధల సకల పాపంబులఁ బడుచున్నారు. ఇట్లేల పడవలెనో? ఇందుకుఁ గారణ మాపరమాత్మయే యెఱుంగు గాక!

కావున నో యాస్తికులారా! పైని వ్రాసిన పరాశర మన్వాది ధర్మ శాస్త్రంబుల సూక్ష్మ దృష్టితో నాలోచించి యాకలిని దీర్పఁజాలు నన్నంబు కొఱకును, శరీరంబును గప్పఁ జాలు వస్త్రంబుల కొఱకును, వర్షాతపంబుల నుండి రక్షించు గృహంబుల కొఱకును న్యాయపథంబున నార్జించుకొన్నను [illegible] వాఁడె ప్రయోజకుండనియుఁ బుణ్యాత్ముఁ డనియు [illegible] తముకొఱకును, తమ పుత్రుల కొఱకును, తమ [illegible]ల కొఱకును, మనుమల కొఱకును, మునిమనుమల కొఱకును, [illegible] మనుమల మునిమనుమల కొఱకును, నింకఁ దొంబదితొమ్మిది తరంబులకొఱకును బనికిరాని వ్యయమాచరించుటకుఁ జాలదను దురూహతో దుర్వృత్తులంబడి బంగారంబు నార్జించుటయే ప్రధానంబని యనికొని సంపాదించువాఁడు పాపాత్ముండనియు, నప్రయోజకుండనియు, నజ్ఞాని యనియు నిశ్చల బుద్ధితో నిశ్చయించుకొని పరదార పర ధనాదులం గోరక, యున్నతైక జీవనులు గాక పరహింసల నాచరింపక. [illegible]

బాహ్యులు గాక దయాసత్య శౌచంబుల యందె ముఖ్యంబుగ నాదరంబుగలవారయి యెట్టివాఁడు ప్రయోజకుఁడో? యెట్టివాఁడప్రయోజకుఁడో? యందలి సత్యాసత్యంబులఁ జక్కగఁ దెలిసికొని తుచ్ఛభోగంబుల కాశపడి దురభ్యాసంబులకు నలవాటు పడక మూర్ఖజన స్తుతులకు లొంగక యుభయ లోకంబులకుం జెడక పరమార్థతత్పరులై ప్రవర్తింతురు గాక యని మిమ్ముల బహువిధంబులఁ బ్రార్థించుచు బంగారంబును గురించి నేను వ్రాసిన విషయంబులఁ బక్షపాతవిరహితులై సూక్ష్మ దృష్టితోడను, నిశ్చల చిత్తంబుతోడను, శాంతముతోడను జక్కగఁ బరిశీలించి గుణదోషంబుల గ్రహింతురుగాక యని ప్రార్థించుచు విరమించుచున్నాఁడను.

ఓ తల్లులారా! స్త్రీరత్నంబులారా!

శ్లో. "జాతౌ జాతౌ యదుత్కృష్టం తద్రత్నమిభిధీయతే"

అని మానవ జాతియందు స్త్రీ యుత్తమమయియున్నది గనుకనే మీకు స్త్రీరత్నంబులని పేరు వచ్చినది. కావున నేమయినను వచ్చినప్పుడు మీరు మీ యుత్కృష్టతను నిలుపుకొనవలయును. అట్లు నిలుపుకొననిచో మీ పేరు నిలువదు. పోయిన తరువాత పేరు మరల వచ్చుట దుర్లభంబు. "కాంతాసు కనకేషుచ" అని బ్రహ్మ పురుషునకుఁ గాంతపై ననురాగంబు ముందు సృజియించి, యనంతరంబు కనకంబుపై నాశ కలిగించినాఁడు. అనఁగా గనకంబుపై నాశ పురుషున కెందుకనినఁ

గ్రంథావశ్రీపాదంబు సంపాదించుకొనుట కొఱకే. చిట్టచివరకుఁ తేలిన యంశమేమనఁ బురుషునకు బంగారంబుపై నాశ కలుగుటకు గ్రంథ కారణంబని చెప్పవలసి వచ్చుచున్నది. స్త్రీలు బంగారంబును గోరలేచోఁ బురుషుండు బంగారంబును దాకనైనఁ దాకడు సరికదాః చూడనైనం జూడడు. ఎవ్వరోః యజ్ఞానులు గొందఱు తాక యెంత ధనవంతులైనను నొక్క యలంకారంబు నైనను ధరించుచున్నారేమో మీరు వచింపుఁడు. పురుషుండు నౌకవంటివాఁడు. స్త్రీ చుక్కానివంటిది. మగవాఁడు రథము వంటివాఁడు. ఆడుది సారథివంటిది. చుక్కాని యెట్లు నడచిన నౌక యట్లు నడువక తప్పదు. సారథి యెట్లు నడిపించిన రథమట్లు నడిచితీరును. అట్లనే స్త్రీ యెట్టి భావములతో నుండినఁ బురుషుండు సర్వసాధారణంబుగ నట్టి భావంబులతో నుండును. పురుషుని సుఖ దుఃఖంబులకును, లాభ నష్టంబులకును స్త్రీలే మూలకారణంబు. సద్గుణ దుర్గుణంబులకును, కీర్త్యపకీర్తులకును స్త్రీలే కారణంబు. స్త్రీ యొసంగని సౌఖ్యంబును పురుషుండందు కొనఁ జాలడు. సదుపచారంబు లొనరించుటకైననేమిః సంతానము నభివృద్ధిం దెచ్చుటకైన నేమిః వేయేలః సర్వంబునకును పురుషునకు స్త్రీ ముఖ్యంబు. స్త్రీ లేనియెడల బురుషునకు జీవమే లేదని చెప్పవచ్చును. కావునఁ బురుషుం డెట్టి దుర్వృత్తులం జేసియైనను, సద్వృత్తులం జేసి యైనను స్త్రీని సంతోషపఱచి బ్రతుకగలుగును గాని లేనిచో నాతఁడు బ్రతుకఁ జాలఁడు. హరిశ్చంద్రుఁడు సత్యమున నిలుచుటకు భార్యయే

కారణంబు. దశరథుండు రామునరణ్యంబునకుఁ బంపుట యను నధర్మంబునఁ బ్రవర్తించుటకు భార్యయే కారణంబు. సత్కాంత లభించిన సౌఖ్యంబును దుష్కాంత సంభవించిన దుఃఖంబును భర్త యనుభవింపక తప్పదు. స్త్రీ యాభరణంబుల సమర్పించిన భర్తను మహారాజుగను, ఆభరణంబుల నొసంగని భర్తను భృత్యుఁడుగను జూచుటచేఁ బురుషుండాభరణంబులకై ప్రయత్నింపవలసి వచ్చుచున్నది. పాపకృత్యములచేఁ గాని బంగారంబు రాదుగదా? కావునఁ బురుషుండొనరించు పాపంబులకు మీరు కారణంబగుచున్నారు. ఇట్టి యపకీర్తిని మీరేల పొందవలయును?

ఇదియునుంగాక యింకొక యనర్థంబుకూడ సంభవించుచున్నది. అదియేది యందురా? బుద్ధిమంతురాండ్రగు నొకరిద్దరు స్త్రీల నటుంచనిండు. సర్వసాధారణంబుగఁ బెక్కండ్రు స్త్రీలు సాటివారలలో నగలు లేకపోయిన గౌరవ లోపంబని తలంచి యట్టి తుచ్ఛాభరణంబులంగోరి, వృద్ధుని, దుర్గుణవంతుని, విద్యావిహీనుని, దుర్బలుని, దుడకంగ హీనునైన వివాహమాడవలసిన వారగుచున్నారు. ఇట్టి యనర్థంబులకు మీరేల పాలగుదురు?

నగలయందు దృష్టిని మరలించినచోఁ బ్రతి స్త్రీకిని దన భర్త మహారాజుగఁ దోచును. సర్వ సౌఖ్యంబుల నొసంగుచున్నట్లు తృప్తిగలుగును. మీరు ధర్మముపదేశించినఁ బురుషుండు ధర్మమునే చేయును. అధర్మ ముపదేశించిన నధర్మ

మునే చేయును. మూర్ఖురాండ్రగు స్త్రీల నట్లుండనిండు. బుద్ధిమంతురాండ్రగు స్త్రీలు తమ భర్తలను జేతిలోని కీలుబొమ్మల వలె నాడింపకమానరు. గుణదోష విచారణంబును జేయఁజాలు నొకరిద్దరు పురుషులేమో కాని సర్వ సాధారణంబుగ మీరు చెప్పినట్లు సంచరించుచు మీ సంతోషంబునకై ప్రవర్తించు పురుషులను మీరేల ధర్మ పథంబునఁ బ్రవర్తింపఁ జేయరు? మీ కేం దయరాదు? మీరు బంగారంబు కావలయు నన్నఁ బురుషుఁ డట్లె పాటుపడును. మీరు బంగారంబు వలదన్న, బురుషుండట్టే తాళము వేయును. కావున "ఓ పురుషులారా! మీరు బంగారంబు నార్జింపకుండిన మే మనుగ్రహింతుము. ఆర్జించిన నేమాగ్రహింతుము" అను మంత్రంబు నుపదేశింపుఁడు. అప్పు డొక పురుషుండైనను బంగారంబు నపేక్షించునేమో! చూతము.

ఇదిగాక తత్వంబు నాలోచింప ద్రవ్యంబు సంపాదింప వలయునను కోరిక కలుగుట కంటె ద్రవ్యంబు నార్జింపఁ గూడదను కోరిక కలుగుట దుర్లభంబు. అట్లు కాకున్న నెంత ప్రయత్నించినను ద్రవ్యంబు నార్జింపకుండుట యందు బుద్ధి ప్రవర్తించునేమో? చూడుఁడు. కావుననే లోకంబెల్ల ద్రవ్యార్జ నంబునందె ప్రవర్తించుచున్న దిగాని మానుటయందుఁ బ్రవర్తింప లేకున్నది. ఏది గౌరవహేతువో? ఏది పుణ్యప్రదంబో? దానిని జేయుట దుర్లభంబుగాదా? అట్లె నగలు ధరింపవలయు నను కోరికలు గలుగుటకంటె ధరింపరాదను వ్రతముఁ బూనుట

యుక్తంబు. కావుననే దానిమొదలు రాణివాసులకును నగు స్త్రీ జనం బలంకార ధారణంబు నపేక్షించుచున్నది గాని తన్నివృత్తి నభ్యసింపలేకపోవుచున్నది. అందు నభ్యసించుచున్న దాని నభ్యసించుటలో గౌరవకీర్తు లేమి కలవు?

గీ. అనపహార్యంబు తేజోమ। యంబు సకల
గుణములకు నలంకారంబు। గురుతరంబు
భామలకుఁ బతిభక్తి యు। పరమమైన
భూష భూషణంబులె? పెర। భూషణములు.

దొంగిలింప శక్యముకానిదియు, మిక్కిలి కాంతికలదియు, అన్ని సుగుణంబులకును భూషణమయినదియు, గౌరవకారణం బయినదియు నగు పతిభక్తియె స్త్రీలకు ముఖ్యమయిన నగ. మిగిలిన నగలు నగలు గావు. అనగా మిగిలిన నగ లుపయోగము లేనివి, పనికిమాలినవి, వ్యర్థములు.

అని బుద్ధిమంతు లగు పండితులు చెప్పినట్లు స్త్రీలకుఁ బాతివ్రత్యమే మహాభూషణము. దానిని మించిన మహా భూషణము లేదని మీరు నిశ్చయంబుగ నమ్ముఁడు. కావున నోతల్లులారా! నా మాటలను వెఱ్ఱి మాటలుగఁ దలంచి నిరసింపక బంగారంబను పేరుతో నాచే వ్రాయ బడిన పద్యంబులఁ జక్కగఁ బరిశీలించి యందలి రహస్యంబును గ్రహించి ధర్మ సూక్ష్మంబును దెలిసికొని తక్షణమే మీరు మీ కనకాభరణంబులఁ బరిత్యజించి బంగారంబునకు మూల్యంబుఁ బాపి

మీ శరీరంబులఁ జాతిపత్రిక్య భూషణంబులచే నలంకరించుకొని చూచుకొనుఁడు. అప్పుడు మీరెంత సౌందర్యవంతులుగ నెంత సుఖవంతులుగ నెంత శాశ్వత కీర్తిమంతులుఁగ నుందురో? యొరులు చెప్పనేల మీరే గ్రహింపఁగలుగుదురు. కావున మీరు ముందుగ బంగారంబుపై నాశ వదలి మీ యనుగ్రహంబును గోరు మీ పురుషులకై సదుపదేశంబులం జేసి బంగారంబుపై బుద్ధిని మాన్పి దేశోద్ధరణంబు గావించి లోకాతీతంబులైన శాశ్వత కీర్తి గౌరవంబుల నార్జింపుఁడు. బంగారంబునకు మూల్యంబు లేకుండఁ జేయుఁడని మీకు వందన శతంబుల సమర్పించుచు విరమించుచున్నాఁడను.

ఇట్లు
వేమల సూర్యనారాయణశాస్త్రి,
శాకరపల్లు, తణుకు తాలూకా.

# బంగారము

సీ. భూమిపాలించెదు • భూపాలకుఁడు నీవ
నరనాథుఁ గొల్చు కిం • కరుఁడు నీవ
ఆగమంబుల నేర్చు • నట్టి శాస్త్రియు నీవ
కొలుచు నిరక్షర • కుక్షి నీవ
విశ్వమెల్ల జయించు • వీరవీరుఁడు నీవ
పిచ్చుకకు జంకు • పిరికి నీవ
ధనధాన్యముల గల్గు • దానశౌండుఁడు నీవ
భిక్షమెత్తెడు నిరు • పేద నీవ

గీ. అఖిలమీవ నీకంటె న • న్యంబులేదు
కాన న్యూనతాధిక్య సం • కల్పముఁడచి
యుడిపి భేదభావము దేశ • ముద్ధరింపు
మైక్యముగలిగి వెలిగి యో • యాదిదేవ

గీ. అఖిలశాస్త్రంబులందున్న యర్థమెల్లఁ
దెలియఁజెప్పెద శ్రీలార • తెలిసికొనుఁడు
శక్త్యనాసక్తి తలఁబూను • వలె ధరించు
శాంతలకుఁ గీడు లెందును • గానరాదు.

తే.గీ. తల్లి లాంగలాగ్రమున సం • తంబునొందె
నంతమొందె సుతుండు వి । షాక్తశుక్తిఁ

కథ

ఒక భూదుర్గుఁడు తన పొలమును దున్నుకొనుచుండగాఁ నాగఁటిచాలులో నొక కాసులబిందె దొరకెను. అట్లు దొరకుటను

16



గాడుకునకుఁ దల్లికిం బగ | ల్గూర్పునట్టి
కనకమా నీకు నొక నమ | స్కారమమ్మ॥

సీ. అబ్బంచెదవుగదా | వ్యభిచారభావంబు
ప్రతిష్ఠైనను పతి | వ్రతలకైన
అనిపించెదవుగదా | యనృతవాక్కుల నోట
సత్యంవదీత్తను | జనులకైన
ద్రోయుచుందువుగదా | దొంగతనాలలోఁ
దొరతన మెఱుఁగని | సురలకైన

---

దల్లికూడ జూచెను. "తల్లి బ్రతికి యుండినఁ గొంత భాగ మీయక తప్ప" దని కుమారుఁడును, కుమారుఁడు బ్రతికి యుండిన "సంతయుఁ దానే పుచ్చుకొను" నని తల్లియుఁ దలంచి యొకరి నొకరు చంపఁ బ్రయత్నించిరి. అంతఁ దల్లి కుమారునకు విషము కలిపిన యన్నమును దెచ్చి చెట్టుక్రింద నలవాటు ప్రకారము పెట్టుచుండగా "నిదియే సమయ" మని కుమారుఁడు నాగఁటితోఁ దల్లి తలపైఁగొట్టి చంపెను. తరువాతఁ గుమారుఁడు "తల్లి చచ్చిన" దని సంతోషించి యా యన్నమును దిని తానుకూడఁ జచ్చెను. అంత నా ధన దేవత యీ సంగతిని జూచుచుఁ బోవుచున్న యొక మార్గస్థుని జూచి "నన్ను నీవు తీసికొని పొమ్ము" ని చెప్పగా నా మార్గస్థుఁడు దాని నపేక్షింపక యీ పద్యార్థము గల యొక సంస్కృత శ్లోకమును జెప్పి వెడలిపోయెను.

17

గూల్పుచుండువుగదా? కోర్కుల పర్వనం
గత్యాగుల్రైనట్టి । మమలనైన

గీ. ఖల్ల వర్ణింపనేల? । నిన్నెంతయొంత
వారిచే నైన నేలాటి । వసులనైన
వటులచేయుంచి తీరుదు । వంతలోనఁ
దల్లిబంగారమా? నీవు । దలఁచికొనిన॥

ఉ. ఆకటఁ దీర్తువా? రస । నయారినపట్టున దప్పిదీర్తువా?
మూకతనంబు? మాన్పుదువ? మోక్షమునిచ్చెదవొక్కసద్గుణా
నీతములేవి? నీకద ఙ । నించినవున్నవో? చెప్పుమాతమో
సీ? తనకమ్మ? కోయదురి । సీ? నిను నమ్ముల వారుకారొకో?

శా. చోరత్వంబొనరించితిసి? యన్నతవాక్పారత్వముం
గాంధ్రిహో
జారత్వంబునకుఁ భయంపడరు త్వత్వంపొందనోర్వ ర్తసుల్
సిరాకల్పహుదుఃఖజాలమ..లఁగ । ల్గించున్పుఖంబొప్ప ఖం
గారంబాయిదియేమిపావనికో? నిల్గాంక్షింపరేవారలున్.

గీ. కొట్టుకొని చత్తురమ్మ? నీ । కొఱకుఁ దల్లి?
యేమిసుఖము బంగారమా? । యిడుదువొక్క?
పెట్టివారలు భూమిలో । వెలసినపుడు
కానివారలకే గల్గు । గౌరవంబు.

సీ. చూడనీయవుగదా । సూక్ష్మయుత్మాలత్వ
పరమాత్మతత్వ పం । వత్ఫలంబు

పొందనీయవు గదా! • పూర్వకాలాగత
ప్రాబలబంధుత్వ సం • బంధగరిమ
కాననీయవుగదా! • గౌరవకీర్తి మ
హాధారనిత్య స • త్యప్రవృత్తిఁ
గలుగనీయవుగదా! • కాలోచితపదార్థ
నిద్రానుభవలభ్య • నిరతసుఖము

గీ. వట్టి వర్ణింపలేకటోఁ • బట్టికాని
యొక్క సుగుణంబయినను లే • దున్న వన్ని
దుర్గుణంబులె! నీకద • దారలుండు
సత్యమన స్వర్గమా! యేమి • యంటి! నాకు

గీ. ఐన దూరదృష్టి వెలుఁగ । కళ్ళులెల్లఁ
ప్రాకులాడుచు నుంద్రు నీ । ప్రక్కఁజేరఁ
శీతమేమొ! బంగారమా! చెప్పవలెనె!
మూర్ఖరంధులు కనలేక । మూతఁబడరె!

సీ. తలనొప్పిపోవునే! తనకు నాగరమున్నఁ,
దోపనే చెవిపోటు! పోగులున్న
ముక్కుముందరఁ బెద్ద । ముంగరజేర్పంగ,
శింఘాణకారంబు । చేరకున్న!
కాసులు కంటెలు । కంఠంబునందున్నఁ,
గంఠార్తి పోయె నా । ఖ్యంబులగునె?

కాళ్ళకందెలు గల్లఁ । గాళ్ళఁదు బోవునే
        కరపీడ అడఁగునే కంకణముల

గీ. ప్రోత దండుగ మిము మోయు । మూర్ఖవనిత
శ్రీ రహస్యంబు గనలేక । యిట్టులట్లు
దుఃఖపడుదురు మిముఁగోరి । దోషమనక
బంగారు నగలార। యెంతొ? మీ । భాగ్య మెఱుఁగ.

సీ. సంపంగి పువ్వుతో । సరిపచ్చు ముక్కుకు
        మోటు బారిన । ముక్కుపుడకలేల
శ్రీకారమును బోలు । చెన్నారు చెవులకు
        మోటుబారిన యొద్దు । దుద్దులేల
దండియు లేనట్టు । లుండెడి నడుమున
        కరచు వడ్డాణంబు । కట్టనేల
పాదపంబులఁబోలు । పాదయుగంబున
        అందెల రవియాల । బంధమేల

గీ. సహజ సౌందర్యవతులకు । సంభవించు
నంద మాభరణములచే । నన్యు డనుచు
దలఁచుచున్నారు కాఁబోలు । ధరణి జనులు
వట్టి పరికింపఁగా నిది । వట్టికల్ల

శీ. సత్యంబునకు హరి । శ్చంద్రుండు నిల్చెగా
        నిచ్చె రాజ్యము కాశి । కేగినాఁడు

20



ఇలాగె శ్రీరాముఁ • డాచరించెను తండ్రి
మాటపై నడవుల • మసలునాఁడు
సీతామహాదేవి • సేఁ జేత విడనాఁడె
భూషల లంకకుం • బోవునాఁడు
సావిత్రి త్యజియించె • స్వర్ణభూషణముల
భర్తృసేవ యొనర్ప • వచ్చునాఁడు.

గీ. ఆదరింత్రుగాక? నిను నొ । కవ్వ డెటులొ?
తగు నవసరంబు వచ్చిన । తరుణమందు
నెంద ఱెందరు పూరుషు । లింతులట్లు
నీ న్విడిరి బంగారమా? నిజము పల్కు.

గీ. జ్ఞాన వైరాగ్య సంపద । గ్గలుగువార
లెవ్వరు పసిఁడిని జేర । నిచ్చినార
లమృత సారంబు గ్రోలెడు । నమర వరులు
భక్తిఁ ద్రాగుదురొకో? చింత । పండు పులుసు.

గీ. మిమ్ముఁ దాల్పంగ నందంబు । గ్రమ్ము ననుచుఁ
గొంద ఱనుకొందు రీ నగలార! । యందుఁ గల్గు
సూనృతానృత విషయంబు । సూక్ష్మ దృష్టిఁ
గనవలయు నది సామాన్య । జనుల కగునె?

గీ. ఆభరణము లహంకారంబు । నడఁచి పెంచి
యుతుకు సౌందర్యము వికృతా । కృతుల కంచుఁ

గొంద రసుకొండ్రు గాఁబోలు । మందమతులు
వట్టి శోధింప నిధియును । వట్టికల్ల.

గీ. అవధి లేకుండ నగలు వేసి । లాడఁగట్టి
యొకతెఁ గుత్తికాకార నిం । కొక్కదాని
సహజ సౌందర్యశక్తి భూ । షణ విహీనఁ
డెందు కనుఁగొంద మెచటనో? । తెలుపవుఁడే?

ఆ. అందకత్తె లిరువురందు । సౌందర్యంబు
నగలు గల్గు దాని । కగునటంచు
భ్రాంతి పడకుఁడేల? పరిమళంబిఁ జాలు
మల్లెపూలకుఁ జెర । మాసిన పూలు.

గీ. ఫలిత సస్యభాసుర మగు । వసుధయందు
దృష్టి బొమ్మలఁ బెట్టిన । తీరుగాగ
నగలు వ్రేలాడఁదీసిన । సొగ సదంగు
సహజ సౌందర్య భాసుర । సతుల కకట?

గీ. అమరిచిన దానిద్దోవల । నత్త వేసి
పెట్టి నల్లందరకు తెల । వెంటనుండి
యందమంతయు మావళ్ల । నమరె ననుచుఁ
బగ్గెలందురే? నగలార! సిగ్గులేదె?

ఆ. మల్లెపూల బంతి । నొక్కటి చెక్కాడి
నవ్య పుష్పయుక్తి । నందఁ గలదె?

యిట్లె రూపహీన । లిరువురం బొక్కటె
నగలు గల్గుమాత్రి । సొగసు గనదు.

మ. సహజోద్భూత విలాస భాసుర తనూ । సౌందర్యచాతుర్యసం
గ్రహణోద్భ్రాజితమానినీమణులకు।న్నాద్యంత మొక్కింతమీ
సహవాసంబున రూపహీనులకునై । సౌందర్యమీలేదుమీ
రహహా। కావున మీఖలంబునగలా । రా। లేదుపక్షద్వయిన్.

సీ. జన్మసిద్ధ ప్రభా । చారుతా రాజిత
సూర్య చంద్రుల కౌరు । చూడఁ బడెః
నై జరూప విలాస । తేజః ప్రకాశిత
ధేన్వాది మృగజాలిఁ । దేట గనమెః
ప్రకృతి ప్రభావాలి । భాసమాన సుకాది
ఖగ సంతతులయందు । సొగసు లేదెః
సహజ సౌందర్య భా । స్వర మహా చూతాది
క్ష్మారుహంబులఁ బొల్పు । గలుగకున్నె

గీ. నగలు లేకుండ వీనికి । సొగసు గల్గె
సహజ సౌందర్య మట్లె స్త్రీ । జాతికగును
ప్రజల పాపమాః నగలేలః । ప్రజకు మాత్ర
మింత గనలేరెః సతులారః । యిప్పుడైన.

సీ. అఖిల దుఃఖంబుల । కాల వాలంబైన
దుర్గుణ నికరముం । దోళ గలపెః

సౌఖ్యంబుఁ దొలఁగించి । సర్వ శ్రమల ముంచు
        రోగాల నడుగంటఁ । ద్రొక్కఁగలవె?
ప్రతి నిమేషమునందు । వర్ధిల్లి పీడించు
        వార్ధకాటోపంబుఁ । బాపఁ గలవె?
అశనిపాతముఁ బోలి । యంతలోఁ బైఁ బడి
        యడఁచెడు మరణంబు । నాపఁ గలవె?

గీ. అహహ! కామాది షడ్వర్గ । మంటఁ జేసి
పాపములఁ బెంచి తన్నుఁ బై । వారిఁ గూడ
యెటులొ యేడ్పించుటకుఁ గాని । యేమి లాభ
మగును? బ్రజలార! వన్నెఁడి । నగల గిగల.

శా. అమ్మా! భారతఖండమా! యుంత సువర్ణాలంకృతుల్ పెయిన
స్త్రమ్ముల్ చీరలఁ గోర తమ్మ! యెడలి । స్తవ్యంగనౌనట్టి వ
స్త్రమ్ముల్ క్షుత్తునుదీర్పఁగాఁ దగినయన్నంబుస్థానంబుగోరులా
భమ్ముల్ పెక్కులు దేశమందగు వధ । భాగ్యంబటుల్లగ్గినన్.

గీ. పరిమళము లేదు రుచిలేదు । వరుస లేదు
మార్దవములేదు నీకడ । మహిమ లేదు
కనకమా! యేలకో? నిన్ను । గౌరవింత్రు
ప్రజలు వెఱ్ఱివారలు గారె? । వారు దలఁప.

గీ. కనకమా! యెంత కాలంబు । గర్వపడుదు
వింక సాగవు నీ యాట । లిదిగో గనుము

~~25~~ 24



బయలుదేరుచు నున్నారు । వనిత శిశువు
వృద్ధయువతులు వేదాఢ్య । విశాలమతులు

నీ మొగము నేని గనని నీ । విద్య లధిక
లార్యులు పరోపకారదక్ష । దా శరణులు
నిన్ను వదలకుఁ దోసెదు । నేర్పరులును
దేశ భక్తులు దేశవృ • ద్ధి హృదయులును

ప్రాణమేవ పరిత్యజ్య । మానమేవ
రక్ష రక్ష రక్షయనెడు । రమ్య గుణులు
స్వర్ణ భూషణంబులు మాకు । వలదు వలదు
వలదటన్న సన్నీతులు । భర్త కొఱకు

గలపి గెలుపొంది మెప్పులఁ । గాంచు సతులు
శక్తి చిత్తుల సౌఖ్యంపు శాంతయుతలు
మంచి చెడుగులఁ గనువట్టు । మహితమతులు
క్రిందు మీదగు మీదుమె । గ్రంధ వగుచు

గన్నుఁ దెలుపకుందురె? కల • కాల మెల్ల
గాల మొకరీతిఁ గడువదు • మేలుకొనుము
తెలిపి తప్పుకొ వారలు • గలిగె నపుడె?
గౌరవము నీకుఁ గలుగుచు • గానీ వాఁడు

కలుగునా? గౌరవము కనే । కన్ను? నీకు
వాక యుండదె? సీతయు । దేశ మెట్టు

ఉద్ధరింపఁగ జాలదు । ఉచితగతుల
సంచరింప నెట్లెట్లు మో । క్షంబు గనుట?

గీ. ఆ యరుంధతి దేవి నగ । లంతమాత్రి
గౌరవార్హ కాదే పెండ్లిఁ । గన్న తల్లి
గనక భూషిత గాత్రిలఁ । గనక యామెఁ
గాంచినం గాని ధన్యలు । గారు గాదె?

గీ. భూషణాంబరావృతలైన । పూవుఁబోండ్లు
శతములున్నఁ ద్యజించి దు । ష్యంత విభుఁడు
నగలు లేని శకుంతల । న్గని వరించె
నగలా? సుగుణంబులా? శ్రీధ । నంబు లచట

గీ. అమ్మలారా! నమస్కృతు । లాచరించి
చెప్పుచున్నాఁడ నొక మాట । చెవి యొసంగి
శ్రద్ధతో విని వినినట్లె । నలువఁ దమ్మ
మరల నమస్కారు మిమ్ము న । మస్కరింతు.

పసిఁడి నగలందుఁ బులుపోట । పడెదరంతె
కాని యవి యెట్లు వచ్చునో? కానలేరు
వాని కొఱకు మీ నాథులు । పడెడు పాట్లు
కూప కూర్మంబు లట్లు మీ । కొంపలందె

మీరు పడియుంట నెఱుఁగరు । మేలు కోరి
మీకు వివరించుచుంటిఁ గనైన । నేఁ బుకొందు

భంగపఱుచు నసత్యము । ల్పలుకుచుండ్రు
జార చోరత్వ పద్ధతి । సంచరింత్రు.

స్వామి మిత్రా హితంబుల । సలుపుచుండ్రు
పరుల కొంపలఁ గూల్తురు । ప్రాణహాని
మానహాని నొనర్పగా । మసలుచుండ్రు
మోసపుచ్చుచు మాటల । మోయుచుండ్రు

కపట సాక్ష్యంబు లిచ్చుచు । గడ్డితిండ్రు
ప్రాణ శీల హత్యలను సల్పఁ । బూనుకొంద్రు
తోడ బుట్టుల సొమ్ముల । దోచుకొండ్రు
దేశ భక్తుల నిందించి । తిట్లు తిండ్రు

తప్పు తూనికలం దూచి । ధనముఁ గొండ్రు
లంచముల గొండ్రు పదియైదు । లక్ష కోటి
యున్న దమ్ముల భాగాల । నాక్రమించి
దుఃఖపెట్టుచు దారుల । దోచుకొంద్రు

కపట సాక్ష్యాలు బోధించి । కల్లలండ్రు
గుడ్డి గవ్వైన మానక । వడ్డి గొండ్రు
వెలువక వితంతువులఁ జేర । విడకి కొండ్రు
తప్పు పద్దుల వ్రాయింతు । రప్పు నిడక

దొంగ నోట్లు వ్రాయింతురు • దురిత మనక
గోడలను గూడ హరియింత్రు • కుటిల వృత్తి

తండ్రి వ్రాసిన పత్రాలఁ । దవ్వుచుండ్రు
సకల పాపకృత్యంబుల । సలుపుచుండ్రు

పుణ్య కార్యంబులను జేయఁ । బూనకుండు
రన్న వస్త్రంబులకై యిట్టు । లాచరింప
వలయు ననుకొనఁ బోకుడు । వాని కొఱకు
న్యాయ వృత్తుల సంప్రాప్త । మయిన ధనమె

చాలుఁ జాలదే కాదు వి । స్తార మగును
ధర్మ సూత్రంబుఁ గమపట్టు । ధన్యుఁ డెవఁడు
భూషణంబులకే యెన్నొ । దోషవృత్తు
లాచరించ వలసివచ్చె । నరసి చూడ

సూరకే వచ్చునా । నగ । లున్నతంబు
లైన మిద్దెలు మేడలు । హర్మ్యములును
బట్టుచీరెలు ముకుమలు । బట్ట లున్ని
శాలువులు మహా మృదుల దు । కూలములను

గుఱ్ఱపుంబండ్లు మోటార్లు । కిఱ్ఱుజోళ్ళు
మఱిగి మీ మోహవారాసి । బుద్ధిలేక
చూచి సంతసె మోహాబ్ధి । పై చునట్టి
యిట్టి తుచ్ఛ వస్తువులకై యెల్ల దోష

వృత్తు లొనరించుచున్నారు । వీని వలన
హేయ నరకంబు లబ్బక । యెట్లు మాను

28



కావున వివేక మతులయి । కష్ట మనక
యిట్టి తుచ్ఛ వస్తువులను । హేయములగు

నగలు వలదంచు మీరు మీ నాయకులకు
నదుపదేశంబులం జేసి । సాధువృత్తిఁ
గలుగఁజేయుఁడు పుణ్యంబుఁ । గట్టుకొనుఁడు
దీనిచేఁ బ్రజాక్షేమంబు । దేశవృద్ధి

యాయురారోగ్యభాగ్యంబు • లాత్మశుద్ధి
యైహికాముష్మిక సుఖంబు • లగును వినుఁడు
దుష్ట లగు గంటుదురు పోవు • దోష భరము
సజ్జనాళి వృద్ధులు నగు • సంఘశక్తి

వెలకు మూడు వర్షంబులు • నిండఁ గుదియు
పంటలు పుష్టిగాఁ బండు • భవ్యమగును
దేశ దారిద్ర్య దోషంబు • దీఱిపోవు
భక్తి ముక్తులు సేకూరు । బుద్ధి గలిగి

తల్లులార! యీ లోభము । దొలఁచి తలఁచి
పైని చెప్పి నట్లానరింపఁ । బూను కొనుఁడు
పరువు గట్టుఁడు త్రొక్కుఁడు । న్యాయపథము
కాంత లనుకొన్న కార్యము । గ్గాకపోవు

స్త్రీ తలంచిన కార్యంబుఁ । జేసితీరు
వందనంబులు మీకివే । యుందికొనుఁడు.

మ. నగలన్నాభిత్రిగదాల్పకుండుటయె మేల్మాక్కల్లులారాయటు
ల్పగల న్నామట మంగళకరము ది। సత్యంబు సత్యాసము
వ్యగవేద నుపచిచ్చ మీకయినఁద। ద్రాఘానివ్వఠక్కర్ల మం
తగఁగాకొక్కరా రెండాదాల్పియుటుపైఁ। దల్లాకముల్గాం
[ముఁడీ

గీ. కల్లు గంజాయి చుట్టలా • నల్లమందు
కాఫుము ప్రత్యక్ష నష్టము • లొప్పందఁజేయు
వను చెడిఁంగియు మానలే • రవని మర్త్య
లెంత బోధించినను బండి • తెందు్రెలకట।

గీ. అంతరానర్థము ల్దేయు • చెంతయేని
పైకి మేల్పెయునట్లున్న • పసిఁడి నిన్ను
విడువ రెంత చెప్పిన జను • ల్వ్యదుచు నేమొ?
కోటి కొకఁడైన వనియిట్లు • గూర్చినాఁడ.

గీ. సూర్యనారాయణాఖ్యత • సూరివరుఁడు
స్వీయ పత్రిక వర్ణ ను • శీల యదుగఁ
బొంగి బంగారమును నట్టి • పుస్తకంబు
పేర్మి రచియించి యొసఁగె ది • వృద్ధిగొలుపు.

[ ౦ ]